

## నల్లమల్ల కొండల మధ్య ఉన్న అంతర్ గంగ శివాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

---2---

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక



# పెండింగ్‌లో ఉన్న రోడ్ల విస్తరణ పనులను వేగవంతం చేయాలి



## - కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లా కేంద్రంలో రహదారుల విస్తరణకు సంబంధించి పెండింగ్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో రహదారుల విస్తరణ పెండింగ్ పనులపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్‌తో కలిసి రెవెన్యూ, మున్సిపల్, ఆర్అండ్‌బి శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వనపర్తి జిల్లా కేంద్రంలో రహదారుల విస్తరణకు సంబంధించి పెండింగ్ పనులను గుర్తించాలన్నారు. పనులు వేగవంతం చేసి రహదారులను ప్రజావిని యోగానికి తీసుకొచ్చేందుకు సంబంధిత అధికారులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పానగల్ రోడ్డు, హైదరాబాద్ రోడ్డు, సహా మిగతా పెండింగ్ రహదారుల విస్తరణకు సంబంధించిన అంశాలపై అధికారులతో చర్చించారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో రమేష్ రెడ్డి, ఆర్ అండ్ బి డిఈ సీతారామస్వామి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి

## ఎమ్మెల్యే వంశీకృష్ణ పిలుపు



అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-జనవరి 2:

శ్రీశైలం ఉత్తర ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్లను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా ఉమామహేశ్వర దేవస్థాన ఆలయ కమిటీ చైర్మన్ మాధవ రెడ్డితో కలిసి ఉమామహేశ్వర క్షేత్రంలో ఆవిష్కరించారు. ముందుగా ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం మిగతా 2లో..



## శ్రీ ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను

# విజయవంతం చేయండి



(మొదటిపేజీ తరువాయి..)

బ్రహ్మోత్సవాలకు సంబంధించిన అభివృద్ధి పనులు ఏర్పాట్లపై పాలకమండలి చైర్మన్ సభ్యులు సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బ్రహ్మోత్స వాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జనవరి మాసం 15వ తేదీ నుండి 22వ తేదీ వరకు జరగబోయే బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిం చనున్నామని తెలియజేశారు 15వ తారీకు దేవస్థానం నికి స్వామివారి ప్రభలు వస్తాయని 16వ తేదీ ఉదయము నాలుగు గంటలకు ఉమామహేశ్వర స్వామి శివపార్వతుల కళ్యాణము ఉంటుందని తెలియజేశారు అదే విధంగా త్వరలోనే ఉమామహేశ్వరంలో వేద పాఠశాలలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని అదేవిధంగా ఉమామహేశ్వర నికి మరో శ్రీశైలంగా మార్చే వరకు కృషి చేస్తానని తెలియజేశారు ఇప్పటికే ఐదు కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం చేశామని త్వరలోనే మరో ఐదు కోట్లతో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. అదేవిధంగా భోగ మహేశ్వరం లో ఉన్నటువంటి నూతన హనుమాన్ టెంపుల్ పనులు కూడా ప్రారంభం చేస్తామని తెలియజేస్తారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాల సమయంలో వచ్చే భక్తుల సౌకర్య నిమిత్తం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అదేవిధంగా బ్రహ్మోత్సవ సమయంలో ఎంతమంది భక్తుల వచ్చినా అందరికీ అన్నదానము ఏర్పాటు చేస్తామన్నారు. పాలకమండలి సభ్యులు మరియు కార్యనిర్వణ అధికారి దేవస్థాన ఉద్యోగస్తులు స్వయంకృషిగా పని చేసి ఆలయ అభివృద్ధికి తోడ్పడుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ మాధవరెడ్డి, ఈఓ శ్రీనివాసరావు, పాలక మండలి సభ్యులు పవన్, మాత్రు, వినోద్, శంభో శోభ, ఎన్ ఎస్ యు ఐ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు సంతోష్ నాయక్ లుక్య నాయక్ లచ్చు నాయక్,అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే నెంబర్ 293లో చర్చి స్థలాన్ని చర్చికి కేటాయించాలని

# ఆర్డీఓకు వినతి ఇచ్చిన చర్చి సభ్యులు

**అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-జనవరి 2:** అచ్చంపేటలోని వలపట్ల కాలనీలో 1952 సంవత్సరములో సీయోను యం.బీ. చర్చి నిర్మించారు. దానికి మా క్రైస్తవ సోదరులందరు కలిసి యూసవ్ పంతులు అనే వ్యక్తిని అప్పట్లోనే చర్చి పాస్టర్గా నియమించారు. క్రైస్తవుల అందరి కోరిక మేరకు 1953-54 సంవత్సరంలో ప్రభుత్వం చర్చి అభివృద్ధి కోసం అచ్చంపేటలోని సర్వే నెంబరు. 293 లో 4.32 ఎకరాల ప్రభుత్వ భూమిని మరియు సర్వే నెంబరు 68 లో 1.32 ఎకరాల భూమిని కేటాయించారు. చర్చిపైన రిజిస్ట్రేషన్ చేసే అవకాశం లేనందున అప్పటి చర్చి పాస్టర్ అయిన యూసవ్ పంతులు పేరున రిజిస్ట్రేషన్ చేశారు. కాలక్రమేనా అట్టి భూమి ఆయన వారసుల పేరునా మారుతూ వస్తోంది. కానీ అట్టి ప్రభుత్వ భూమిని చర్చి సభ్యులు, నిర్వాహకులు, మా క్రైస్తవులకు ఎవరికి తెలియకుండా ఇతరులకు దొంగచాటుగా అమ్ముకున్నారు. ఈ విషయం ఇటీవలె మా దృష్టికి వచ్చింది నిజానికి చర్చికి కేటాయించిన భూమిని ప్రయివేటు భూమిగా చూపించి తప్పుడు పద్ధతిలో విక్రయాలు చేశారు. మా అందరి విన్నపం మేరకు చర్చికి చెందిన అట్టి ప్రభుత్వ భూమిని తిరిగి చర్చికి ఇచ్చేలా చూడగలరు. అలాగే ఆ భూమి అన్యాక్రాంతం కాకుండా చర్చి పేరునా ఒక బోర్డు ఏర్పాటు చేయగలరు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ జాన్ రాజు ప్రభాకర్ సయోను సుందర్ రాజు సుధాకర్ అనిల్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ట్రాక్టర్, బైకు ఢీకొని ఒకరు మృతి

- బావోజు తండాలో ఘటన



**పెద్ద వంగర (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-డిసెంబర్ 02**

ట్రాక్టర్ బైక్ ఢీకొని ఒకరి మృతి చెందిన సంఘటన మండల పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబా బాద్ జిల్లా దంతాలపల్లి మండలం నిధాన పురం గ్రామానికి చెందిన యాసాని లక్ష్మణ్ (38) కూలీ పనులు చేసుకుంటు కుటుం బాన్ని పోషించు కుంటున్నాడు. మహబూబా బాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని చిన్నవంగర అత్తగారి ఇంటిలో తొమ్మిదేళ్ల కూతురు హేమశ్రీ ఉంటుంది. బుధవారం తన బిడ్డను చూసి తిరుగు ప్రయాణం అ య్యాడు. మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం బావోజీ తండాకు చెంది న బానోతు వెంకటేష్ ట్రాక్టర్ నడుపుతూ చిట్యాల నుంచి తన తండాకు చేరుకునే క్రమంలో బైక్‌పై వస్తున్న లక్ష్మణ్ ను ప్రాథమిక పాఠశాల సమీపంలో ఢీ కొట్టాడు. గమనించిన స్థానికులు 108కు సమాచారం అందజేశారు. తొర్రూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్య సునిత, కూతురు హేమశ్రీ ఉన్నారు. మృతుడి తండ్రి పరుశరాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# చైనా మాంజా విక్రయించొద్దు..

- నిషేధిత మాంజాను సీజ్ చేసిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్

**(నేటి ఫోకస్‌న్యూస్), కొత్తగూడెం, జనవరి 2:**

నిషేధించిన చైనా మాంజాను కొందరు అక్రమంగా విక్రయిస్తున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. రామవరం ప్రాంతంలో కృష్ణారావు అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా చైనా మాంజా ఆయన మెడకు చుట్టుకొని గొంతు కోసుకుపోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పట్టణంలోని త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ కాగితోజు శివప్రసాద్, ఎస్సైలు బి.పురుషోత్తం, ఎస్కే.మస్తాన్‌లు తమ సిబ్బందితో చైనా మాంజాల విక్రయాలపై గురువారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పలువురు విక్రయదారులపై కేసు నమోదు చేశారు. పవన్ టాయ్స్ దుకాణంలో 30 బండిళ్ల చైనా మాంజా, పది ప్యాకెట్ల దారం రోల్స్, పవన్ జనరల్ మర్చంట్స్‌లో 14 బండిళ్ల చైనా మాంజాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చైనా మాంజాతో మనుషులకే కాకుండా పక్షి జాతికి సైతం ప్రమాదాలు వాటిల్లే అవకాశం ఉన్నదని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం దానిని నిషేధించినట్లు పేర్కొన్నారు.

# నల్లమల్ల కొండల మధ్య ఉన్న అంతర్ గంగ శివాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-జనవరి 2:** అమ్రాబాద్ మండలం తెలుగు పల్లి గ్రామ సమీపంలోని నల్లమల్ల ప్రాంతంలో ఉన్న ప్రాంతీయ నా ప్రసిద్ధి శివలింగం నల్లమల కొండల్లో మధ్యలో ఉన్నటువంటి అంతర్గంగా శివాలయం దేవస్థానానికి అడవుల మరియు కొండల మధ్య నడుచుకుంటూ వెళ్లి దేవస్థానాన్ని సందర్శించి అక్కడ ఉన్న శివలింగానికి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ సందర్భంగా నల్లమల్ల కొండల్లో లోతట్టు ప్రాంతంలో ఉన్న అంతర్ గంగ శివాలయం దేవస్థానానికి దర్శించుకోవడం ఎంతగానో అదృష్టంగా భావిస్తున్నానని అదేవిధంగా నల్లమల్ల అడవుల్లో శివ లింగాలకు నిలువైన ప్రాంతం అని ఏ ప్రాంతాన్ని పురాతన దేవాలయ టెంపుల్ లను గుర్తించి టూరిజం హబ్ గా మార్చి పర్యాటక పర్యాటకులకు భక్తులను ఆకర్షించే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చెరువుల బలోపేతానికి నిధులు మంజూరు



### -ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



వనపర్తి నియోజకవర్గంలోని పెద్దమందడి మండలంలోని మూడు చెరువులను బలోపేతం చేసేందుకు జీవో 346 ప్రకారం రెండు కోట్ల నలభై మూడు లక్షలు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు. పెద్దమందడి పెద్ద చెరువుకు ఒక కోటి 12 లక్షలు దొడగుంటపల్లి చెరువుకు 76 లక్షలు వెల్టూరు చెరువుకు 66.50 లక్షలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వంత్ రెడ్డి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా పున్న నరేందర్ నేత నియామకం

**ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జనవరి :2**

పద్మశాలి సంఘం యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి గా పున్న నరేందర్ నియమితులయ్యారు ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు మురళి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పద్మశాలి సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ సంగారెడ్డి జిల్లా కేంద్రంలోనరేందర్ కు నియామక పత్రాన్ని అందజేశారు పద్మశాలి సంక్షేమం కోసం అభివృద్ధి కోసం కృషి చేస్తానని తన కార్యదర్శిగా నియమించిన హరి కిషన్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు



# కేటీఆర్ మరియు బండారి లక్ష్మారెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన.. విఠల్ యాదవ్

**నేటి ఫోకస్ న్యూస్ ,నాచారం:**

నాచారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు విఠల్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే మాజీ మంత్రి తెలంగాణ యంగ్ అండ్ డైనమిక్ లీడర్ కల్వకుంట్ల తారక రామారావు కి అదేవిధంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి తెలంగాణ భవన్ లో విఠల్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.


# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు జనవరి 02**

పెద్ద వంగర మండలంలోని ఉప్పరగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కారోబార్ విధులు నిర్వహిస్తున్న బైన రవికుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లోని కారోబార్లు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తలాకొంత నగదును జమ చేసి రూ16.5 వందలు కుటుంబ సభ్యులకు అందజేశారు. నగదును అందజేసిన వారిలో కారోబార్లు గిరగాని రామస్వామి, పరశు రాములు, శ్రీకాంత్, మధూకర్, కళ్యాణ్, పాషా, సతీష్, లక్ష్మణ్, ఎల్లమ్మ, ఉప్పలయ్య, తదితరులు ఉన్నారు.

# శ్రీధర్ బాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బండి శ్రీనివాస్ గౌడ్



## స్థానిక సమస్యలపై సుదీర్ఘంగా చర్చించిన బండి

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 02:**

నూతన సంవత్సర సందర్భ ంగా ఐటీ మంత్రి శ్రీధర్ బాబును కుత్బుల్లాపూర్ కాంగ్రె స్ ఏ బ్లాక్ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలసి, శాలువాతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా స్థానికంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మంత్రిని కలిసిన వారిలో ఐఎన్టియుసి రాష్ట్ర నాయకుడు బండి అవినాష్ గౌడ్, దుర్గేష్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాతకు హ్యాపీ న్యూ ఇయర్


## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్యాంసన్ రాజు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 02:**



నూతన సంవత్సరంలో కంటోన్మెంట్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గణేష్ ను మరింత ఉత్సాహంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడపాలని, రెండో వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్యాంసన్ రాజు కోరారు. నూతన సంవత్సరని పురస్కరించుకొని శ్రీ గణేష్ ను పార్టీ కార్యాలయంలో కలిసి సన్మానించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పాదయాత్ర



## కూకట్ పల్లి జోనల్ కమిషనర్ కు వివిధ సమస్యలపై వినతి

## కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ బండి రమేష్

ఫోకస్ న్యూస్, బాలనగర్ కంటోన్మెంట్ జనవరి 02:

స్థానిక ప్రజల సమస్యల పరిష్కారంమే ధ్యేయంగా, పాదయాత్ర చేస్తూ, వారి సమస్యలు అడిగి తెలుసుకుంటున్న, కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్ చార్జీ బండి రమేష్. గురువారం నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో, మూసాపేట్ చౌరస్తా నుంచి హౌసింగ్ బోర్డు జేఎన్టీయూ రోడ్ లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బండి రమేష్ పాదయాత్ర చేపట్టారు. ఉదయం సాయంకాలం ట్రాఫిక్ సమస్య, దోమల బెడద, రోడ్లు సమస్య, వివిధ సమస్యలను స్థానికులు బండి రమేష్ కు తెలిపారు. స్పందించిన బండి రమేష్, కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసి వివిధ సమస్యలన తక్షణమే పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.వై నాయకులు, మైనార్టీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బిసి సెల్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురువారం సీఎం ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని అందజేసి వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి వృద్ధిపై చర్చించారు.

# ప్రముఖులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



## బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన్న ప్రతాప్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జనవరి 02:



కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జంపన ప్రతాప్ అధికారులను, రాజకీయ నాయకులను కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. గురువారం జూబ్లీ హిల్స్ లోని రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖల ప్రభుత్వ సలహాదారు మహమ్మెద్ షబ్బీర్ అలీ ని అయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ లోని కొన్ని అంశాలపై షబ్బీర్ అలితో చర్చించారు. అనంతరం కంటోన్మెంట్ లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్, జాయింట్ సీఈఓ పల్లవి విజయ్ వంశీ లను కలిసి పుష్పగుచ్ఛము అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ భాంటియా, మైనారిటీ నాయకులూ షకీబ్ హుస్సేన్, సిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు సాయంపై మీనమేషాలు

- రైతులను తగ్గించేలా కసరత్తు సరికాదు
- కెసిఆర్ హయాంలో రైతులందరికీ న్యాయం
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ మాజీమంత్రి వేముల

హైదరాబాద్,నేటి ఫోకస్ న్యూస్ జనవరి2

సంక్రాంతి నుంచి రైతుభరోసా అమలు చేస్తామన్న రేవంత్ సర్కారు మీనమేషాలు లెక్కిస్తూ రైతులను దగా చేసే ప్రయత్నాల్లో ఉందని మాజీ మంత్రి వేముల ప్రశాంత రెడ్డి విమర్శించారు. ఏడాదిగా రైతుబంధును ఆపేసిన కాంగ్రెస్ తీరుపై రైతుల్లో జోరుగా చర్చ జరుగుతున్నదని అన్నారు. రుణమాఫీకి రైతుబంధు డబ్బులను ఉపయోగించి, ఇప్పుడు ఏడాదైనా కాలక్షేపం కబుర్లతో కాలయాపన చేస్తోందన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు పథకంలో తీసుకురానున్న మార్పులపై సర్వత్రా ఆందోళన నెలకొన్నదన్నారు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చినట్లు అందరికీ పెట్టుబడి సాయం ఇవ్వాలని ఆమన డిమాండ్ చేశారు. రైతుబంధు పథకంలో మార్పులకు సిద్ధమైన కాంగ్రెస్ ప్రభుత్వం..ఎవరికి అన్యాయం చేసినా బిఆర్ఎస్ చూస్తూ ఊరుకోదన్నారు. కుటుంబం యూనిట్‌గా అమలు చేయాలని చూస్తున్నది. అలాగే, ఎన్ని ఎకరాలు ఉన్నా ఐదు లేదా ఏడు ఎకరాలకు మాత్రమే ఇవ్వనున్నట్లు చెబుతున్నారు. పైగా రైతుల నుంచి సెల్ఫ్ డిక్లరేషన్ తీసుకోవాలని యోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నదని అన్నారు. వీటన్నటిపైనా వివరణ ఇవ్వాలన్నారు. కేసీఆర్ హయాంలో ఉమ్మ డి జిల్లాలోని 5 లక్షల మందికి పైగా రైతులకు పెట్టుబడి సాయం ఠంచన్‌గా అందేది. రెండు సీజన్లలో కలిపి రూ.వెయ్యి కోట్ల దాకా రైతులకు లబ్ది చేకూరేది. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పెట్టుబడి సాయం ఆగిపోయింది. వానకాలంలో ఇవ్వకుండా ఎగ్గొట్టిన రేవంత్ సర్కారు.. యాసంగికి సంబంధించి సంక్రాంతికి ఇస్తామని చెబుతున్నదని మండిపడ్డారు..పసుపు పంట సాగు చేసే వారికి ఏడాది కాలం గడిచి పోతున్నది. 9 నెలల పసుపు పంటను సాగు చేసే వారికి ఏ ప్రాతిపాదికన రైతుభరోసా అందిస్తారో తెలియడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రూ.2 లక్షల్లోపు పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ సర్కారు నాలుగు విడుతల్లో కలిపి కొంత మంది రైతులను మాత్రమే రుణ విముక్తులను చేసిందని అన్నారు. చాలామందికి ఇప్పటికీ మాఫీ జరగేలదని అన్నారు. దీనిపై కప్పదాటు వ్యవహారం సాగిస్తోం దని వేముల మండిపడ్డారు. సగం మందికి మొండిచేయి చూపింది. సాంకేతిక కారణాలను చూపి



చాలా మందికి రుణమాఫీ ఎగ్గొట్టారు. కుటుంబంలో ఒకరికే రుణమాఫీ అంటూ సగానికి ఎక్కువ మందిని పక్కకు జరిపింది. తాజాగా రైతుభరోసా పథకం అమలులోనూ ఇదే అస్తవ్యస్త విధానం కనిపిస్తుండడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. రెండు పంట సీజన్లలో కలిపి ఏడాదికి రూ.15 వేల చొప్పున సాయం అందాల్సి ఉండగా, ఇప్పటికీ చిల్లి గవ్వా అందలేదని గుర్తు చేశారు. రైతు డిక్లరేషన్ పేరిట అనేక వరాలు కురిపించి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ.. అమలులో మాత్రం విఫలమైందన్నారు.. రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ అని చెప్పి కొంత మందికే మాఫీ చేసి చేతులు దులుపుకున్నదన్నారు. రైతుబంధు పథకం అమలు చేయకుండా రైతులను దారుణంగా మోసగించింది. రైతుబంధు కింద ఇస్తున్న రూ.5 వేలను రూ.7,500కు పెంచి రైతుభరోసా పథకం తీసుకొస్తామన్న హామీ ఏడాది దాటినా అమలు కాలేదు. రెండు సీజన్లకు సంబంధించి పెట్టుబడి సాయం ఎగ్గొట్టిన ప్రభుత్వం.. సంక్రాంతి నుంచి ఇస్తామని ప్రకటించింది.రైతుభరోసా విధివిధానాల ఖరారుపై సర్కారు దృష్టి సారించినా అవి ఏమిటో చెప్పడం లేదన్నారు. అందరికీ పెట్టుబడి సాయం ఇస్తారా? లేక కొందరికే ఇస్తారా? అన్నది తేల్చాలన్నారు. ప్రస్తుతం యాసంగి మొదలై రెండు నెలలు గడిచినా రైతుభరోసాపై స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో ఇటీవల శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చలో బీఆర్ఎస్ ప్రభుత్వ తీరును ఎండగట్టింది. రైతుబంధు డబ్బులు ఇవ్వకపోవడాన్ని ఎత్తిచూపింది. రైతుభరోసాపై అన్నదాతల్లో అలుముకున్న అనుమానాలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సాంకేతిక అంశాలతో పాటుగా శాస్త్రీయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. అయితే రైతు భరోసాను అందరికీ వర్తింపజేయాలని వేముల డిమాండ్ చేశారు.

# పెరిగిన గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఓట్లు

**రెండు విడతల్లో 3,41,313 మంది నమోదు**

నిజామాబాద్,నేటి ఫోకస్ న్యూస్ జనవరి2

ఈ ఏడాది మార్చిలో నిర్వహించనున్న కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికకు ఓటర్ల సంఖ్య భారీగా పెరిగింది. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో కలిపి 2019 ఎన్నికల్లో 1.96 లక్షల మంది గ్రాడ్యుయేట్లు ఓటర్లుగా నమోదు చేసుకోగా.. ఈ సారి రెండు విడతల్లో 3,41,313 మంది ఎన్ రోల్ చేసుకున్నారు. వీరిలో 2,18,060 మంది మేల్ గ్రాడ్యుయేట్స్ ఉండగా, ఫిమేల్ గ్రాడ్యుయేట్లు 1,23,250 మంది, థర్డ్ జెండర్ గ్రాడ్యుయేట్లు ముగ్గురు ఉన్నారు. నాలుగు ఉమ్మడి జిల్లాల్లో కలిపి టీచర్ ఎమ్మెల్సీ ఓటర్లు 25,921 మంది నమోదు చేసుకున్నారు. వీరిలో పురుషులు 16,364 మంది, స్త్రీలు 9,557 మంది ఉన్నారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలా



బాద్, మెదక్ గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో ఓటరు నమోదుకు సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 6 వరకు అవకాశం కల్పించారు. డిసెంబర్‌లో మరో చాన్స్ ఇచ్చారు. కొత్తగా ఏర్పడిన 15 జిల్లాల పరిధిలోని 271 మండలాల్లో ఎన్ రోల్ మెంట్ జరిగింది. ఎమ్మెల్సీ క్యాండిడేట్లుగా పోటీ చేయాలనుకుంటున్న వారు 'మిస్డ్ కాల్' క్యాంపెయిన్ నిర్వహించారు. ప్రత్యేకంగా టీమ్?లు ఏర్పాటు చేసి.. గ్రాడ్యుయేట్ల నుంచి డిగ్రీ మెమో, ప్రొవిజనల్స్, ఓటరు ఐడీ సేకరించి ఆన్ లైన్ లో అప్లై చేయించారు. ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే అత్యధికంగా కరీంనగర్ జిల్లాలో 1,62,464 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 46,409 ఓటర్లు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 67,738 మంది, ఉమ్మడి మెదక్ జిల్లాలో 64,702 మంది నమోదయ్యారు. కొత్త జిల్లాల వారీగా చూస్తే అత్యధికంగా 69,657 మంది ఓటర్లతో కొత్త కరీంనగర్ జిల్లా మొదటి స్థానంలో ఉంది. 2,420 మందితో జయంశంకర్ భూపాలపల్లి జిల్లా(కాటారం, మల్హార్ రావు, మహాదేవ్‌పూర్, పలిమెల, ముత్తారం మండలాలు) చివరి స్థానంలో ఉంది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 25,921 మంది టీచర్లు అప్లై చేసుకున్నారు. ఇందులో అత్యధికంగా కరీంనగర్ జిల్లాలో 4,020 మంది ఉండగా, నిజామాబాద్ జిల్లాలో 3,529 మంది, సిద్ధిపేట జిల్లాలో 3,052 మంది నమోదు చేసుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అతి తక్కువగా 81 మంది నమోదు చేసుకున్నారు.



## వరాహ అవతారంలో రామయ్య

భద్రాచలం, నేటి ఫోకస్ న్యూస్ జనవరి2

దక్షిణాది అయోధ్య భద్రాచలంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రోజుకో అవతారంలో స్వామివారు దర్శన మిస్తున్నారు. ఇందులో భాగంగా మూడో రోజైన గురువారం వరాహ అవతారంలో స్వామి వారు భక్తులకు అభయమిస్తారు. మహానివేదన అనం తరం స్వామివారికి తిరువీధి సేవ నిర్వహిస్తారు. నృత్యాలు, మం గళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో విహరిస్తారు. కాగా, రెండో రోజైన బుధవారం స్వామివారు కూర్మావతారంలో దర్శనమిచ్చారు. తొలుత స్వామివారిని మేళతాళాల నడుమ మిథిలా స్టేడియం వద్దకు ఊరేగింపుగా తీసుకు వచ్చారు. అనం తరం కూర్మావతారంలో ఉన్న స్వామివారికి అర్చ కులు ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా జనవరి 9న తెప్పో త్సవం, 10న ఉత్తర ద్వార దర్శనమివ్వనున్నారు. ఉత్సవాల సందర్భంగా జనవరి 10 వరకు ఆలయంలో నిత్య కల్యాణాలను అధికారులు నిలిపివేశారు.




## మౌలిక వసతుల కోసం మెడికల్ విద్యార్థుల ధర్నా

కుమ్రంభీం ఆసిఫాబాద్,నేటి ఫోకస్ న్యూస్ జనవరి2

కాంగ్రెస్ పాలనో అన్ని వర్గాల ప్రజల నుంచి నిరసన, ప్రద ర్శనలు వ్యక్తమ వుతున్నాయి. తాజాగా ఆసిఫాబాద్‌లోని కళా శాలలో కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ గురు వారం మెడికల్ కళాశాల విద్యార్థులు ధర్నా చేపట్టారు. యూని ఫామ్‌ని ధరించి కళాశాల ఎదుట బైఠాయించారు. కళాశాలలో మొదటి సంవత్సర విద్యార్థులకు బోధించేందుకు కనీసం అసి స్టెంట్ ప్రొఫెసర్లు కూడా లేని దుస్థితి నెలకొందని మెడికల్ విద్యార్థులు ఆరోపించారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు సరైన హాస్టల్ వసతి కూడా లేదని, కనీసం తాగేందుకు మంచి నీళ్లు కూడా హాస్టల్‌లో ఏర్పాటు చేయటం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలపై కళాశాల ప్రిన్సిపాల్ అడి గేందుకు ప్రయత్నిస్తే విద్యార్థుల మధ్య విభేదాలు సృష్టించేం దుకు ప్రయత్నాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. అక్టోబ ర్‌లో ప్రారంభం కావాల్సిన మెడికల్ కళాశాల తరగతులు డిసెం బర్లో ప్రారంభించి తమ రెండు నెలల కాలం వృథా చేశారని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆసిఫాబాద్‌లోని మెడికల్ కళాశాలలో సరిపడా ప్రొఫెసర్లను నియమించాలని, హాస్టల్లో విద్యార్థుల కోసం కనీస వసతులైన కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

# డ్యూటీ విషయంలో ఇద్దరి పోలీసుల మధ్య గొడవ

సూర్యాపేట, నేటి ఫోకస్ న్యూస్ జనవరి2

పోలీస్ శాఖలో క్రమశిక్షణ కొరవడుతున్నది. వివాహేతర సంబంధాలు, అవినీతి ఆరోపణలు, ఆత్మహత్యల వంటి ఘటనలు వరుసగా చోటుచేసుకుంటుండంతో శాఖ పరువుతీస్తున్నాయి. బుధవారం కుటుంబ కలహాలతో ఓ కానిస్టేబుల్ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువకముందే మరో ఘటన వెలుగులోకి వచ్చింది. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ పీఎస్‌లో విధుల విషయంలో ఇద్దరు పోలీసులు గొడవపడ్డారు. కానిస్టేబుల్ రవి నాయక్, హోంగార్డు శ్రీనివాసులు మధ్య డ్యూటీ విషయమై ఇటీవల తగాదా జరిగింది. విషయం బయటికి పొక్కడంతో జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ చర్యలు తీసుకున్నారు. వారిద్దరిని వీఆర్‌కు అటాచ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇక హైదరాబాద్ ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తించే కానిస్టేబుల్ జటావత్ కిరణ్(36) కుటుంబ కలహాలతో ఓ కానిస్టేబుల్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మద్యానికి బానిసైన అతడు నిత్యం భార్య, పిల్లలను వేధిస్తున్నాడు. నూతన సంవత్సరం సందర్భంగా నాలుగు రోజులు ముందుగానే లీవ్ పెట్టాడు. బుధవారం ఉదయం కూడా మద్యం తాగి ఇంటికి వచ్చి కుటుంబసభ్యులతో గొడవ పెట్టుకున్నాడు. ఆ తర్వాత ఇంటి నుంచి వారిని బయటకు పంపి తలుపులు వేసుకుని ఉరేసుకున్నాడు. అదేవిధంగా ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన తన భార్యతో సీఐ డానియేల్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని ప్రశాంత్ రెడ్డి అనే వ్యక్తి నల్లగొండ ఎస్పీ రమేశ్ చంద్ర పవార్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో సీఐని డీజీపీ కార్యాలయానికి ఎటాచ్ చేశారు. జ్యోతి అనే మహిళ నల్లగొండ టాస్క్‌ఫోర్స్‌లో ఎస్సైగా




పనిచేస్తున్న తన భర్త మహేందర్ ఎక్సైజ్ కానిస్టేబుల్‌తో వివాహేతర సంబంధం పెట్టుకుని తమను పట్టించుకోవడం లేదని, తమకు కారుణ్య మరణం ప్రసాదించాలంటూ ఇద్దరు పిల్లలతో కలిసి కలెక్టరేట్ వద్ద ధర్నాకు దిగింది. అదేవిధంగా కామారెడ్డి జిల్లా భిక్కనూరు ఎస్సై సాయి కుమార్, బీబీపేట కానిస్టేబుల్ శ్రితితోపాటు కంప్యూటర్ ఆపరేటర్ గతేడాది డిసెంబర్ 26న చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. వారిమధ్య సాన్నిహిత్యమే బలవన్మరణానికి కారణమని ప్రాథమిక విచారణలో తేలింది. ఓ మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నారన్న కారణంతో గతేడాది సెప్టెంబర్‌లో జగిత్యాల జిల్లా రాయికల్ ఎస్సై అశోక్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఇలాంటి ఆరోపణలతోనే రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఏఎస్సై కూడా సస్పెండ్ అయ్యారు. ఇలాంటి ఘటనలు వరుసగా బయటపడుతుండటంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికే అవినీతి ఆరోపణలు, భూవివాదాలతో పోలీసు శాఖ సతమతం అవుతున్నది.

# రైతు భరోసాపై కొత్తగా దరఖాస్తులు 14 నుంచి అమలు

హైదరాబాద్,నేటి ఫోకస్ న్యూస్ జనవరి2

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోయే రైతు భరోసా పథకంపై కేబినెట్ సబ్ కమిటీ గురువారం చర్చించింది. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలువురు అధికారులు హాజరై, రైతు భరోసా విధివిధానాలపై చర్చించారు. ఎల్లుండి జరిగే కేబినెట్ సమావేశంలో రైతు భరోసా అమలుపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. పంట సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితి పెట్టొద్దని కమిటీ అభిప్రాయ పడినట్లు సమాచారం. రైతు భరోసా అమలు కోసం కొత్తగా రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకు రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించే అవకాశం ఉంది. అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములు గుర్తించాలని నిర్ణయించారు. సంక్రాంతి పండుగ(జనవరి 14) నుంచి రైతు భరోసా అమలు చేసే అవకాశం ఉంది. ధరణి ప్రకారం కోటి 53 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్లు సమాచారం. సాగు చేయని భూములు తీసేస్తే కోటి 30 లక్షల ఎకరాలకు రైతు




భరోసా అందే అవకాశం ఉంది.



## ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతులు

యాదాద్రి భువనగిరి,నేటి ఫోకస్ న్యూస్ జనవరి2

: మన బియ్యానికి విదేశాల్లో గిరాకీ పెరుగుతున్నది. అక్కడి ప్రభుత్వాలు దిగుమతికి ప్రాధాన్యం ఇస్తున్నాయి. దీంతో యాదాద్రి జిల్లా నుంచి ఫిలిప్పీన్స్ దేశానికి బియ్యం ఎగుమతి కానున్నాయి. ఈ మేరకు బియ్యం పంపించడానికి జిల్లాలోని నాలుగు మిల్లులు అంగీకరించాయి. మిల్లుల నుంచి కాకినాడ పోర్ట్ వరకూ బియ్యాన్ని లారీలో పంపిస్తారు. అక్కడి నుంచి ఫిలిప్పీన్స్‌కు తరలిస్తారు.బియ్యం కోసం గతేడాది ఫిలిప్పీన్స్ దేశం.. సర్కారును సంప్రదించింది. దీంతో ఆ దేశంతో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ అప్పట్లోనే చర్చించారు. బియ్యంలో నూక 5 శాతానికి మించకుండా ఎగుమతి చేయాలని ఆ దేశం కోరడంతో రాష్ట్రం నుంచి లక్ష టన్నుల బియ్యం ఎగుమతికి ప్రభుత్వం ఓకే చెప్పింది. పౌరసరఫరా శాఖ కమిషనర్ డీఎస్ చౌహన్ సమావేశం ఏర్పాటు చేసి ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి చేసే విషయంలో మిల్లర్లతో చర్చలు జరిపారు. జిల్లాలోని కాదంబరీ, యాదాద్రి, మల్లికార్జున, విద్య మిల్లుల్లోని బియ్యాన్ని లారీల ద్వారా కాకినాడ పోర్టు వరకూ తరలిస్తారు. అక్కడి నుంచి ఓడల ద్వారా ఫిలిప్పీన్స్?కు పంపిస్తారు. 10 వేల టన్నులను ఫిలిప్పీన్స్?కు పంపించడానికి ఓకే చెప్పాయి. అయితే సీఎంఆర్‌కు 25 శాతం నూకను ప్రభుత్వం అంగీకరించేది.. ఇప్పుడు 5 శాతం నూకతోనే బియ్యం పంపించాల్సి ఉంటుంది.



## నేడు ఇందిరాపార్కు వద్ద మహా సభ

హైదరాబాద్,నేటి ఫోకస్ న్యూస్ జనవరి2

కామారెడ్డి డిక్లరేషన్ అమలుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న డిమాండ్‌తో సావిత్రీ బాయి పూలే జయంతిని పురస్కరిం చుకొని ఈ నెల 3వ తేదీన ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ పేరిట తెలంగాణ జాగృతి సంస్థ భారీ సభను తలపెట్టనుంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ట్వీట్ చేశారు. ఎన్నికల సమయంలో బీసీలకు హామీలిచ్చి.. అధికారంలోకి వచ్చాక వారికి కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని కవిత ధ్వజమెత్తారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇప్పుడు అటకెక్కాయని విమర్శించారు. సావిత్రీ బాయి పూలే జయంతి సందర్భంగా సామాజిక న్యాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తు చేయడానికి రేపు ఉదయం 11 గంటలకు ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ నిర్వహిస్తున్నట్లు కవిత తెలిపారు. బీసీ మహాసభ పోస్టర్‌ను బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కవిత ఆవిష్కరించారు.




## చెట్టును ఢీకొట్టిన ఆటో.. 15 మంది కూలీలకు గాయాలు

మెదక్, నేటి ఫోకస్ న్యూస్ జనవరి2

కారును తప్పించబోయి ఓ ఆటో చెట్టును ఢీ కొట్టడంతో పలువురు కూలీలు గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కల వద్ద గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి ఆటో చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న 15 మంది కూలీలకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రులను నర్సాపూర్ ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## భారతీయ జనతా పార్టీకి భారీ షాక్

**బీఆర్ఎస్‌లోకి చేరిన పీవీ మహేశ్ రెడ్డి**

హైదరాబాద్,నేటి ఫోకస్ న్యూస్ జనవరి2

నిర్మల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి భారీ షాక్ తగిలింది. బీజేపీ సీనియర్ నాయకులు పీవీ మహేశ్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో మహేశ్ రెడ్డి గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా మహేశ్ రెడ్డికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నిర్మల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మహేశ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, ఇతర సీనియర్ నేతలు పాల్గొన్నారు.